విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

శుక్రవారం 30, మే -2025 4 పేజీలు

కాకాణిని అక్రమంగా అరెస్ట్ చేయడం అన్యాయం: ఉపసర్పంచ్ కడివేటి

విశాలాంధ్ర -మనుబోలు: నెల్లూరు వైసీపీ జిల్లా అధ్యక్షులు మాజీమంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయమని మనుబోలు ఉప సర్పంచ్, వైసిపి రాష్ట్ర యువజన సంయుక్త కార్యదర్శి కడివేటి చంద్రశేఖర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి నాయకులు కార్యకర్తలు అభిమానులు, కలిసికట్టుగా కాకాని గోవర్ధన్ రెడ్డికి అండగా ఉంటామని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వాన్ని ఎవరైనా ప్రశ్నించిన గొంతు ఎత్తి మాట్లాడిన అక్రమ కేసులు పెట్టి వైసిపి నాయకులను జైలు పాలు చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర రోజులు గడుస్తున్న రాష్ట్రంలో ఎక్కడ చూసినా కేసులు అక్రమ అరెస్టు తప్ప అభివృద్ధి లేదన్నారు. అక్రమ అరెస్టులతో వేధిస్తున్న తీరుకి భవిష్యత్తులో ప్రతిఫలం ఖచ్చితంగా ఉంటుందన్నారు. ఇటువంటి అరాచక పాలనలో పాలుపంచుకుంటున్న ఏ ఒక్కరిని వదిలే ప్రసక్తి లేదన్నారు. మా నాయకుడు గోవర్ధన్ రెడ్డి ఏ తప్పు చేయలేదని పార్టీ అండగా నిలబడుతుందని, అక్రమ అరెస్టుపై న్యాయం పోరాటం చేస్తాము, తొందరలోనే కడిగిన ముత్యముల బయటకు వస్తారు.

సర్వేపల్లి నియోజకవర్గం ప్రజలకు అందుబాటులోఉంటా : కాకాణి కుమార్తె పూజితరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కుమార్తె పూజిత రెడ్డి నెల్లూరు జిల్లా వైసీపీ పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ మా నాన్న కడిగిన ముత్యంలా బయటకు వస్తారు.మా నాన్నను అక్రమంగా అరెస్ట్ చేశారు..ఈ రోజు నుండి ప్రజలకు అందుబాటులో ఉంటాతన తండ్రి అక్రమ అరెస్ట్ పై మాట్లాడేందుకు మీడియా ముందుకు వచ్చాను.తన తండ్రి నిజాయితీ వ్యక్తిత్వం గురించి ప్రజలకు తెలుసుఅభివృద్ధి,ప్రజల సంక్షేమం తప్ప వేరే ఆలోచన చేయకుండా ఉండే వ్యక్తి మా నాన్నకోవిడ్ సమయం లో ప్రజలకోసం24 గంటలు కష్టపడి పనిచేశారు.జడ్పీ చైర్మెన్ గా పని చేసి ఆ పదవికే వన్నె తెచ్చిన వ్యక్తి,రెండు సార్లు ఎంమ్మెల్యే గా ఒక సారి మంత్రిగా పనిచేసిన వ్యక్తి,నాకు ఎవరన్నా ఫోన్ చేసినా మా నాన్న ప్రజల కోసం పనిచేసే వ్యక్తి నేరుగా వెళ్ళి 24 గంటల్లో ఎప్పుడైనా ప్రజలు కలిసే అవకాశం ఉండేది.కింది స్థాయి నుండి పైకి వచ్చిన వ్యక్తి కాబట్టి ఆయనకు ప్రజల కష్టాలు తెలుసు మాతాతనుండి నిజాయితీగా రాజకీయాలు చేస్తున్నాం.తప్పుడు కేసులు పెట్టి అక్రమంగా అరెస్ట్ చేసి మానాన్నను కష్టాలు పెట్టడం సరికాదు నియోజకవర్గంలో ప్రజలు చాలామంది ఫోన్ చేసి గోవర్ధన్ రెడ్డి పై తప్పుడు కేసులు పెడతారు అని చెప్పేవారు.మా నాన్న పై చాలా దుష్ప్రచారాలు జరుగుతున్నాయి, ఇది బాధాకరంకేసులు అనేవి మా నాన్నకు కొత్త కాదు.ఎన్నో సార్లు కేసులు పెట్టినా పోలీసు విచారణ కు హాజరు అయ్యేవారు,న్యాయ స్థానం లో బెయిల్ పిటిషన్ రన్ అవుతుంది కాబట్టి న్యాయ స్థానం తీర్పు కోసంచూదాం.సుప్రీం కోర్టులో మేమే కేసు కొన్ని సాంకేతిక కారణాలు వలన వెనక్కు తీసుకున్నాం తప్ప బెయిల్ పిటిషన్ కొట్టేయలేదు.కాల చక్రం బలమైంది,ఈ రోజు మాసమయం కాక పోవచ్చు కానీ మాకుఓరోజు వస్తుంది.ఎన్ని ఇబ్బందులు వచ్చినా నాయకులు,కార్యకర్తలు మాతోనే వున్నారు.మాతో కలిసి ఉన్న అందరికీ ధన్యవాదాలు.మానాన్న అరెస్ట్ అయినప్పటి నుండి జిల్లా ప్రజలు,సర్వేపల్లి నియోజక ప్రజలు, వైసిపి పార్టీ లోని అందరూ మాకు అండగా ఉన్నారుకడిగిన ముత్యం లా మళ్ళీ మా నాన్న ప్రజల ముందుకు వస్తారు. అంతవరకు సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలకు,కార్యకర్తలు కు అందరికీ నేను నిత్యం అందుబాటులో ఉంటాను. అది కాగానే కుమార్తె పూజిత తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఆయన ఆమెతో పాటు సర్వేపల్లి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

మహానాడుకు భారీగాతరలివెళ్లిన నెల్లూరు టిడిపి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :నెల్లూరు సిటీ నియోజకవర్గంలో పసుపుదళం కదం తొక్కింది .తమ అభిమాన నేత రాష్ట్ర పురపాలకశాఖామంత్రి పొంగూరు నారాయణ పిలుపుతో చేయి చేయి కలిపి మహానాడు బాట పట్టింది .అధికారంలోకి వచ్చాక తొలి సారిగా నిర్వహిస్తున్న మహానాడుకు నియోజకవర్గం ఆరువేల మందికిపైగా టీడీపీ కార్యకర్తలు,అభిమానులు,నేతలు వస్తారని అంచనా వేసిన మంత్రి అనుచరగణం అందుకుతగ్గ ఏర్పాట్లు చేసి అందరి ప్రశంసలు అందుకొంది.కడపజిల్లాలో నిర్వహిస్తున్న రాష్ట్ర పసుపు పండగ మహోత్సవ ముగింపు సభకు నెల్లూరు సిటీ నియోజకవర్గం నుంచి మంత్రి నారాయణ సైన్యం తరలివెళ్ళింది.28 డివిజన్లనుంచి 112 ప్రైవేట్ బస్సుల్లో టీడీపీ కార్యకర్తలు ,అభిమానులు డివిజన్ ఇంఛార్జులతో పాటు రాష్ట్రమహానాడుకు కదలివెళ్లారు .తెలుగు తమ్ముళ్ల ఉత్సహాన్ని ముందే అంచనా వేసిన మంత్రి నారాయణ ఆరువేలమందికి సరిపడా ఆహారం ,ముప్పై వేల మంచినీటి బాటిళ్లు ఏర్పాటు చేసారు .మంత్రి నారాయణ ఆదేశాలతో టీడీపీ నేత వెమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి సిటీలోని వెంకటేశ్వరపురం,పాలిటెక్నిక్ కాలేజ్ ,మైపాడు గేట్ ,రైల్వే ఫీడర్స్ రోడ్,నాలుగుకాళ్ల మండపం ,పాత మున్సిపల్ కార్యాలయం ,విఆర్సీ సెంటర్లతో పాటు,ఎస్వీజీఎస్ కాలేజ్ మైదానంలో బస్ పాయింట్స్ ఏర్పాటు చేసి ఒక్కో బస్సుకు 50 ఆహారపొట్లాలను చేరవేశారు .అక్కడనుంచి డివిజన్ సెంటర్ లకు చేరిన బస్సుల్లో టీడీపీ కార్యకర్తలు ఉత్సహంగా కడప బయలుదేరారు .విక్టరీ సింబల్ చూపిస్తూ జై తెలుగుదేశం నినాదాలతో హోరెత్తించారు.దాంతో నగర వీధుల్లో పసుపు సందడి నెలకొంది.టీడీపీ నేతల్లో ఫుల్ జోస్ కనిపించింది.రాష్ట్రంలో రాక్షస పాలన పోయి నారా చంద్రబాబు నాయుడి ఆధ్వర్యంలో రామరాజ్యం నడుస్తోందని టీడీపీ నేతలు అంటున్నారు.ఏడాదికాలంగా ప్రజలు సుఖసంతోషాలతో ప్రశాంతజీవనం గడుపుతున్నారన్నారు.మహానాడుకు రమ్మని మంత్రి నారాయణ ఇచ్చిన పిలుపుకు వేలాదిగా కార్యకర్తలు తరలి రావటం ఆనందంగా ఉందంటున్నారు .

ఇంటర్న్ షిప్ ప్రోగ్రాంలో చేరండి : జిల్లా కలెక్టర్ ఆనంద్

విశాలాంధ్ర -నెల్లూరు:పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, సోషియల్ సైన్సెస్, డెవలప్‌మెంట్ స్టడీస్ లేదా ఇంజనీరింగ్ డిగ్రీ పూర్తి చేసిన, లేదా చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ఇంటర్న్‌షిప్ చేసే అవకాశాన్ని కల్పిస్తున్నట్లుగా జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇంటర్న్‌షిప్ కార్యక్రమం అనే పేరుతో 3 నుండి 6 నెలలు కాల వ్యవధిలో చేసే ఇంటర్న్‌షిప్ వలన విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వంలో నేరుగా పనిచేసే అవకాశం కలుగుతుందని తెలిపారు. పాలన,అభివృధిలో గ్రాస్ రూట్ లెవెల్ లో మార్పు తీసుకు రావడంపై ఆసక్తి కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వంలో భాగస్వామి అయి, క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ పనితీరును నేరుగా పరిశీలించే అవకాశం, జిల్లా స్థాయి అధికారులతో మమేకమై, గ్రామ స్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకోవడం, ప్రభుత్వ విధానాలను విశ్లేషించడం, క్షేత్రస్థాయి సమస్యలకు పరిష్కారాలు కనుక్కోవడం తదితర కార్యకలాపాలతో కూడి ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థిని విద్యార్థులు తమ పూర్తి బయోడేటా తో కూడిన ప్రొఫైల్ ను క్రింద తెలిపిన మెయిల్ అడ్రస్‌కు జూన్ 15వ తేదీలోగా పంపవలసిందిగా కోరారు. deviddcnellore@gmail.com సంతృప్తికరంగా పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్ గౌరవ వేతనం కూడా అందిస్తామన్నారు.

వెలుగు కార్యాలయంలో విఓఏలకు, సిసిలకు పొదుపు రుణాలపై అవగాహన

విశాలాంధ్ర -రాపూరు :రాపూరు పట్టణంలోని వెలుగు కార్యాలయంలో ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకువారిచే అవగాహనా సధస్సు నిర్వ హించారు. ఈ సధస్సులో విఓఏలకు, సిసిలకు పోదుపు గ్రూప్ రుణాలు పై పలు విషయాలపై సూచనలు ఇవ్వడం జరిగింది. ఆం ధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు పేరును ఈ మధ్యన ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ పేరు మార్చినందున దీని పై ఉన్న వెలుగు ఆఫిస్ సిబ్బందికి ఉన్న అనుమానాలను ఈ సధస్సు ద్వా రా నివృత్తి చేసారు. అలాగే రెండు సంవత్సరాల క్రితం రాపూరు పినా కిని బ్యాంకు నందు 380 పై చీలూ కు పొదుపు సంఘాలు ఉంటే, ప్రస్తుతం 340 గ్రూపులు ఉన్నాయని, అందులోనూ 40 గ్రూపులు బకా యులు సరిగా చెల్లించడం లేదని, దానిపై దృష్టి సారించాలని తెలిపా రు. కొంత మంది వివోఏ లు, సిసి లు పొదుపు సభ్యుల నుండి తీసుకున్న నగదును తమ సొంత అవసరానికి వాడుకుంటున్నట్లు మా దృష్టికి వచ్చిందని, అలా చేయడం నేరమని, అలాంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేసారు. అదే విధంగా ఇక నుండి పొదుపు సంఘాల రుణాలు కావాలంటే వెలుగు కార్యాలయం నందు సెర్ప్ పోర్టల్ లో ఎంసిపీ అప్లోడ్ చేయడం వలన బ్యాంకు లాగిన్ లోనికి వస్తుందని, ఇలా చేయడం ద్వారా నకిలీ పొదుపు లోన్లు అరికట్టవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రాధారెడ్డి, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

మీడియా పై అసహనం వ్యక్తం చేసిన ఎపిఎం రాధారెడ్డి

విఓఏలకు, సిసిలకు ఏర్పాటు చేసిన సధస్సులో, ఈ మధ్యన రాపూరు మండలంలో సంఘమిత్ర కార్యల యంలో కలెక్టర్ అదేశాలతో 1.50 లక్షల రూపాయలు రికవరీకి ఆదేశించగా, ఇంతకు మునుపు చేసిన అధికారుల విచారణ విషయం అడగగా నిర్లక్ష్యంగా మీకు చెప్పాల్సిన అవసరం లేదు, నేను చెయ్యలేదుగా అంటూ మాట దాట వేసింది. ప్రస్తుతం కొంత మంది విఓఏ లు, సిసిలు ప్రజల డబ్బు వాడుకుంటు న్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి.

100 కార్లు, 30 బస్సుల్లో కోవూరు నుంచి మహానాడుకు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: కోవూరు నియోజకవర్గం పసుపుమయమైంది. మహానాడుకు బయలు దేరుతున్న నాయకులు,కార్యకర్తలతో సందడి వాతావరణం నెలకొంది. బుచ్చిరెడ్డిపాలెం లో మహానాడుకు బయలుదేరుతున్న బస్సులను నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి దంపతులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం, భవిష్యత్తు అని అన్నారు. కార్యకర్తల గుండెల్లో స్థానం సంపాదించుకున్న సీఎం చంద్రబాబు నాయుడు, లోకేష్‌తో కలిసి పనిచేయడం అదృష్టన్నారు.యువతకు ప్రాధాన్యతనిస్తూ నారా లోకేష్ పార్టీని ముందుకు నడిపిస్తున్నారన్నారు. మహానాడుకు గత రెండు రోజులుగా భారీ సంఖ్యలో కార్యకర్తల హాజరయ్యారని,అనేక అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, లోకేష్ కార్యకర్తలకు దిసానిర్దేశం చేశారన్నారు. నేడు భారీ బహిరంగ సభ నేపథ్యంలో కోవూరు నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు కడప మహానాడుకు తరలివస్తున్నారన్నారు.100 కార్లు 30 బస్సుల్లో మహానాడుకు బయలుదేరడం జరిగింది.ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా మహానాడుకు చేరుకోవాలని, కార్యక్రమం అనంతరం జాగ్రత్తగా వారి వారి స్వస్థలాలకు చేరుకోవాలని వేమిరెడ్డి దంపతులు సూచించారు.

ముత్తుకూరు నుండి మహానాడుకు 15 బస్సులు

విశాలాంధ్ర -ముత్తుకూరు: తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా కడప జిల్లాలో మూడు రోజులు పాటు చేపట్టిన మహానాడు బహిరంగ సభకు గురువారం ముత్తుకూరు మండలం నుండి సుమారు 15 బస్సులలో నాయకులు కార్యకర్తలు తరలి వచ్చినట్టు పార్టీ మండల అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్ తెలిపారు. మూడు రోజుల నుండి జరిగే కార్యక్రమంలో తొలి రోజు నుండి మండలానికి చెందిన ముఖ్య నాయకులు, సాగునీటి సంఘాల అధ్యక్షులు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగిందన్నారు. అయితే చివరి రోజు బహిరంగ సభ ఉండడంతో మండలంలోని ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు బహిరంగ సభకు రావడం జరిగిందని తెలిపారు. సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశానుసారం తామంతా మహానాడులో పాల్గొనడం జరిగిందని ఆయన తెలిపారు.

గురుకుల పాఠశాలకు ఆరుగురు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-కలువాయి : మండల కేంద్రమైన కలువాయికి చెందిన 6 మంది విద్యార్థులకు గురుకుల పాఠశాలలో సీట్లు సాధించినట్లు, నూటేటి లక్ష్మీ జాహ్నవి, రాజ హాంసిక, ఆత్మకూర్ బీసీ గురుకుల పాఠశాల, ఈగ కౌశిక్, ఆవుల యోగేంద్రలకు వెంకటాచలం బీసీ గురుకుల పాఠశాల, ఈగ శివ దేవిక రెడ్డి, నార్త్ ఆములూర్, సత్తు ప్రేమ్ కుమార్ కు వెంకటగిరి బిసి గురుకుల పాఠశాలలో సీట్లు వచ్చినట్లు వారి తల్లిదండ్రులు తెలిపారు, ఈ విద్యార్థులను పలువురు అభినందించారు.

ఉపాధిహామీ పనులను తనిఖీ చేసిన ఏపీఓ దయాసాగర్

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : జాతీయ గ్రామీణ ఉపాధిహామీపథకంలో భాగంగా వలేటివారిపాలెం మండలంలోని లింగపాలెం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఏపీఓ దయాసాగర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పనిప్రదేశంలో పని చేస్తున్న కూలీల హాజరు పట్టికను పరిశీలించారు.పనులు జరుగుతున్న తీరును గురించి కూలీలను అడిగి తెలుసుకొని కూలీలకు తగు చూచనలు చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంను దృష్టిలో పెట్టుకొని ఉదయం 6 గంటలకు పనికి వచ్చి10:00 గంటలకు పని ముగించుకొని పోవాలని అన్నారు. ప్రభుత్వం నిర్దేచించిన కొలతలు ప్రకారం పనులు చేసుకొని ప్రభుత్వం నిర్ణహించిన కూళి పొందాలని అన్నారు. ఉపాధిహామీ పనులు నాణ్యతగా ఉండాలని అన్నారు. పనుల విషయంలో రాజీ పడవద్దని చూచించారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ పనులు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

మా నాయకుడు కాకాని అరెస్ట్ దారుణం :సర్పంచ్ ఏడుకొండలు

విశాలాంధ్ర-మనుబోలు: మాజీ మంత్రి మా నాయకుడు కాకాని గోవర్ధన్ రెడ్డి పై కూటమి ప్రభుత్వం అక్రమ కేసు బనాయించడం దారుణమని మనుబోలు మండలం కాగితాలపూరు సర్పంచ్ చెముడు గుంట ఏడుకొండలు ఖండించారు. అబద్ధపు అట్రాసిటీ కేసు నమోదు చేసి మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి అప్రజాస్వామికంగా అరెస్టు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.కేసులకు భయపడేది లేదని, సర్వేపల్లి నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కలసికట్టుగా కాకాణి గోవర్ధన్ రెడ్డి కి అండగా ఉంటామని.దేశంలో స్వాతంత్రం వచ్చిన తర్వాత ఎప్పుడో చూడని విధంగా కూటమి ప్రభుత్వ హయాంలో అరెస్టులు జరుగుతున్నాయని మా నాయకుడు కడిగిన ఆణిముత్యం లాగా వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.సర్వేపల్లి నియోజకవర్గం ప్రజలు మొత్తం గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వానికి పొరపాటు తప్పదన్నారు.

ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ఉపసంహరించాలి : ప్రజా ఆరోగ్య వేదిక

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజల ఆరోగ్యం, శ్రేయస్సు కోసం తీసుకునే నిర్ణయాలు కీలకమైనవి. అయితే, నూతన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను 66 సంవత్సరాలకు ప్రయివేటు వారికి లీజుకు ఇచ్చే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు వస్తున్న వార్తలు మమ్మల్ని తీవ్రంగా కలవరపరుస్తున్నాయి. ఈ నిర్ణయం ప్రజారోగ్యానికి విఘాతం కలిగించే అవకాశం ఉందని మేము భావిస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా అనేక జిల్లాలలో "ప్రజారోగ్యం" అంశంపై ప్రజా ఆరోగ్య వేదిక నిర్వహించిన సదస్సులు, రౌండ్ టేబిల్ సమావేశాలలో మాట్లాడిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు, వైద్యులు, సామాజిక కార్యకర్తలు, హాజరైన ప్రజలు, అలాగే అన్ని జిల్లాలలో చేపట్టిన ప్రజా అభిప్రాయ సేకరణలో 99% ప్రజలు విద్య, వైద్యంప్రభుత్వమే నిర్వహించాలని కోరుతున్నారు. ఇప్పటికే నిర్మాణంలో ఉన్న వైద్య కళాశాలల భవనాల నిర్మాణాన్ని మళ్లీ ప్రభుత్వంవెంటనేప్రారంభించాలని కోరుతున్నాం. మెడికల్ కాలేజీల సీట్లు, ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేస్తామని కూటమి పార్టీలు ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని కోరారు. కోవిడ్ పాండమిక్ సమ యంలో ప్రయివేటు ఆసుపత్రులు కేవలం లాభాల ఆర్జించే దిశలో పనిచేయడం, ప్రజలకు ఉపశమనం కల్గించడంలో ప్రయివేటు వైద్యం పూర్తి వైఫల్యం చెందడం నుండి పాఠాలు నేర్చుకుని, ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశాల ప్రకారం ఆరోగ్య బడ్జెట్టును 6% జీడీపీని కేటాయించి ప్రభుత్వ వైద్యాన్ని బలోపేతం చేయడం వైపు దృష్టి పెట్టకుండా, కూటమి ప్రభుత్వం మరలా పీపీపీ విధానంలో వైద్య కళాశాలల ప్రయివేటీకరణ చేయడాన్ని వెంటనే మానుకోవాలని ప్రజా ఆరోగ్య వేదిక కోరుతున్నది. ప్రజారోగ్య పరిరక్షణలో ప్రభుత్వానిది ప్రధాన వాటాగా ఉండాలి. వైద్య, ఆరోగ్య రంగం ప్రభుత్వ అధీనంలో ఉంటే ప్రజలకు జవాబుదారీగా ఉంటుంది. ప్రయివేటువైద్యరంగానికి జవాబుదారీతనంగానీ, సామాజిక బాధ్యత గానీ ఉండదు. కేవలం లాభాలే కావాలి వారికి. ప్రయివేటు వైద్య కళాశాలలో సీట్ల అమ్మకం పేద, మధ్యతరగతి మెరిట్ విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తుంది. ప్రభుత్వం దగ్గరడబ్బు లేదుకనుక పీపీపీ తెస్తామనడం సరైనవాదన కాదు.ప్రజల ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యతగానే ఉండాలని, ఈ ప్రయివేటీకరణ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించాలని ప్రజా ఆరోగ్య వేదిక తరపున కోరుతున్నాం. రాష్ట్ర ప్రజల ఆరోగ్య హక్కులను కాపాడే దిశగా సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎంవి రమణయ్య, ప్రధాన కార్యదర్శి టీ కామేశ్వరరావు డిమాండ్ చేశారు.

యోగ శిక్షణపై అవగాహన

విశాలాంధ్ర-మనుబోలు: మండల కేంద్రమైన మనుబోలు కమ్యూనిటీ హాల్లో యోగానంద కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం గురువారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపిడిఓ జలజాక్షి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలో మే 21 నుండి జూన్ 21 వరకు యోగ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జూన్ 21వ తేదీన విశాఖ పట్నంలో ప్రధాని మోడీ యోగ కార్యక్రమాలు పాల్గొనడం జరుగుతుందన్నారు. నెల రోజులు పాటు యోగ ట్రైనర్ల ద్వారా వివిధ కార్యక్రమాలు చేయడం జరుగుతుందని తెలిపారు. కనుక ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ కంచి పద్మమ్మ, ఏఓ ముజి మనీషా, ఈ ఓ పి ఆర్ డి నారాయణ, సీనియర్ అసిస్టెంట్ నిరంజన్,యోగా మాస్టర్ కోటిరెడ్డి, పంచాయతీ సెక్రటరీ గరుడయ్య,బోలా శ్రీనివాసులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహానాడుకు తరలిన మనుబోలు టిడిపి నేతలు

విశాలాంధ్ర-మనుబోలు: కడపలో మూడవ రోజు జరిగే మహానాడుకు గురువారం బయలుదేరి వెళ్లారు.సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు పచ్చిపాల రామిరెడ్డి ఆధ్వర్యంలో మహానాడు బహిరంగ సభకు బయలుదేరిన నాయకులు,తెలుగు యువత, కార్యకర్తలు భారీగా వెళ్లారు. అదేవిధంగా మండలంలోని చెర్లోపల్లి కనిగిరి రెడ్డి అశోక్ ఆధ్వర్యంలో మడమనూరు నూనె లక్ష్మయ్య, ఉడతా విజయ్, సుధీర్ ఆధ్వర్యంలో జడ్లకొండూర్ వెన్నోటి భాస్కర్ రెడ్డి అలాగే వీరంపల్లి అల్లారెడ్డి రవీందర్ రెడ్డి, యానాద నాయుడు ఆధ్వర్యంలో కొమ్మలపూడి మన్నెమాల భాస్కర్ రెడ్డి ఆదినారాయణరెడ్డి ఆధ్వర్యంలో మనుబోలు బీసీ కాలనీ తదితర ప్రాంతాల నుండి అభిమానులు కార్యకర్తలను మహానాడుకు తీసుకు వెళ్లారు, ఆయా గ్రామాల నాయకులు జన సమీకరణలో సత్తా చాటారు. రాయపాటి కిరణ్, సుధీర్ రెడ్డి, పి అశోక్, ఉడతామస్తానయ్య, వేణుగోపాల్ రెడ్డి, రాజేంద్ర, శివుడు రాజా గౌడ్, సాని వెంకట రమణయ్య, చల్లగిరి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

ప్రముఖ ఆంగ్ల ఉపన్యాసకులు కె. మణిపాల్ రెడ్డి అస్తమయం

విశాలాంధ్ర-కందుకూరు: లికందుకూరులో నాలుగు దశాబ్దాలకు పైగా, విద్యార్థులకు ఆంగ్ల విద్యను నిరంతరాయంగా బోధిస్తూ ,ఎంతోమంది విద్యార్థినీ విద్యార్థులకు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసి, ఇంగ్లీష్ సబ్జెక్టులో ఉద్దండుని గా పేరు ప్రఖ్యాతలు గడించి, అనేక కళాశాలలో, పాఠశాలల్లో రాజీ లేకుండా, విద్యార్థులకు ఆంగ్ల విద్యపై మక్కువ కలిగే విధంగా బోధించిన, మహా మహెూపాధ్యాయులు అనా రోగ్య కారణంగా మరణించడం కందుకూరు ప్రాంత విద్యార్థులకు తీరని లోటని పలువురు పేర్కొన్నారు.

యోగాతో అందరికీ ఆరోగ్యం

విశాలాంధ్ర-ముత్తుకూరు : యోగ చేయడం వల్ల ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండే అవకాశాలు ఉంటుందని ఎంపీడీవో నాగమణి తెలిపారు. గురువారం మండల పరిషత్ సమావేశం మందిరంలో ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి వర్కర్లకు, ఎన్ ఆర్ జి సి సిబ్బందికి యోగ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగాప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాను సారం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న యోగాంధ్ర కార్యక్రమం మండలంలో ప్రతిరోజు ఒక్కొక్క డిపార్ట్మెంట్ కు నిర్వహిస్తున్నామని తెలిపారు. అంతర్జాతీయ యోగ దినోత్సవంలో భాగంగా యోగ ప్రాముఖ్యతను వివరించారు.మండల ప్రజలు అందరూ యోగ సాధకులు, ఆరోగ్యాభి లాషులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసినదిగా ఆమె కోరారు.

ఉపాధి హామీ పనులను పర్యవేక్షించిన ఏ.పీ.వో చెంచయ్య

విశాలాంధ్ర-కావలి : సిరిపురం గ్రామ పంచాయతీ పరిధిలోని నారాయణపురంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఏపీవో వి.చెంచయ్య గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. పనుల తీరుతెన్నులపై ఆరా తీసిన ఆయన, నాణ్యత, కూలీల వేతనాలు, పనివేళలపై ఫీల్డ్ అసిస్టెంట్, మేట్లకు పలు సూచనలు చేశారు. ఉదయం 6 గంటల నుండే పనులు ప్రారంభించాలని, ఉదయం 11 గంటలలోపు కొలతలు తీసుకోవాలని సూచించారు. హాజరు తప్పనిసరిగా నమోదు చేయాలని ఎటువంటి నిర్లక్ష్యం వహించవద్దని ఆయన హెచ్చరించారు.

వైసీపీ దామిశెట్టి కుటుంబ సభ్యులను పరామర్శించిన నేదురుమల్లి

విశాలాంధ్ర-కావలి: నెల్లూరు జిల్లా కావలిలో వైఎస్ఆర్సిపి స్టేట్ ఇంటలెక్చువల్ ఫోరం జనరల్ సెక్రెటరీ దామిశెట్టి సుధీర్ నాయుడు తండ్రి దామిశెట్టి శ్రీనివాస నాయుడు ఇటీవల పరమపదించడంతో వారి కుటుంబ సభ్యుల్ని నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా శ్రీనివాస నాయుడితో తన తండ్రికి ఉన్నఅనుబంధాన్ని రాంకుమార్రెడ్డి గుర్తు చేసుకున్నారు. దామిశెట్టి శ్రీనివాస నాయుడు డి బి స్ ఇంజనీరింగ్ కళాశాల స్థాపించి.. విద్యారంగానికి ఎన్నో సేవలు చేశారని..అలానే రాజకీయంగా అనేక ఉన్నత పదవులు అధిరోహించి ఆ పదవులకే గౌరవాన్ని తెచ్చిన వ్యక్తి అని, సుధీర్ కు వారి కుటంబసభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ఇవ్వాలని ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మహానాడు బహిరంగ సభకు రాపూరు మండలం నుంచి 21 బస్సులు,30 కార్లు

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండలం పసుపుమయమైంది. మహానాడుకు నాయకులు, కార్యకర్తలతో సందడి వాతావరణం నెలకొంది. రాపూరు మండలంలోని 21 పంచాయతీల నుండి 21 బస్సులు 30 కార్లు మహానాడుకు బయలుదేరుతున్న బస్సులను, వేంకటగిరి నియేజక వర్గ శాసన సభ్యు లు కురుగొండ్ల రామకృష్ణ, నెల్లూరు తుడా చెర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి లు జెండా ఊపి ప్రారంభించారు. రాపూరు మండల టిడిపి అధ్యక్షులు దందొలు వేంకటే శ్వర రెడ్డి మండల యువ నాయకుడు చెన్ను అశోక్ రెడ్డి అద్వర్యంలో మండల నాయకులు నల్లవడ్ల వేంకట రమణారెడ్డి ఆద్వర్యంలో బయలుదేరారు. వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం, భవిష్యత్తు అని అన్నారు. కార్యకర్తల గుండెల్లో స్థానం సంపా దించుకున్న సీఎం చంద్రబాబు నాయుడు, లోకేష్‌తో కలిసి పనిచే యడం అదృష్టన్నారు.యువతకు ప్రాధాన్యత నిస్తూ నారా లోకేష్ పార్టీని ముందుకు నడిపిస్తున్నారన్నారు. మహానాడుకు గత రెండు రోజులుగా భారీ సంఖ్యలో కార్యకర్తల హాజరయ్యారని,అనేక అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, లోకేష్ కార్యకర్తలకు దిసానిర్దే శం చేశారన్నారు.కడప మహానాడుకు 30 కార్లు 21బస్సుల్లో మహానాడుకు బయలుదేరారు.ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా మహానాడుకు చేరుకోవాలని, కార్యక్రమం అనంతరం తిరిగి జాగ్రత్తగా వారి వారి స్వస్థలాలకు చేరుకోవా లని కురుగొండ్ల,కోటం రెడ్డి సూచించారు.

పద్మశ్రీ మందా కృష్ణ మాదిగకు ఘన స్వాగతం పలుకుదాం- చింతగుంట అంకయ్య

విశాలాంధ్ర-రాపూరు:ఈ నెల 27వ తేదిన దేశ రాజధానిలో రాష్ట్ర పతి చేతుల మీదుగా పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్న పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ డిల్లీ నుండి తొలిసారి తెలుగు గడ్డ పై అడిగిడుతున్న సందర్భంగా రెండు రాష్ట్రాలని మాదిగ కులాలు,మాదిగ ఉప కులాలు వేలాదిగ ఈనెల 31న వరంగ్‌లకు చేరుకొని ఘన స్వాగతం పలుకుదామని రాపూరు మండల ఎంఎస్పి ఇన్చార్జ్ చింత కుంట అంకయ్య మాదిగ పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మా ర్పీఎస్ మండల అధ్యక్షులు ప్రేమ్ కుమార్ మాదిగ, టౌన్ అధ్యక్షుడు మంగళపురి వెంకటేష్ మాదిగ, ప్రసార కార్యదర్శి వేసిపోగు పెంచలయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు మందా డేవిడ్ మాదిగ, కదిరి గౌతమ్ పాల్గొన్నారు.

చిన్నారిని ఆశీర్వదించిన కొండ్రెడ్డి

విశాలాంధ్ర -నెల్లూరు టౌన్:నెల్లూరు విజయ డెయిరి ఫైనాన్స్ మేనేజర్ మేకల శ్రీనివాసురావు మనవరాలు నామకరణ మహోత్సవానికి డెయిరి చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి హాజరయ్యారు. గురువారం నెల్లూరు నగరంలోని దర్గామిట్ట లేక్ వ్యూ అపార్ట్మెంట్లో జరిగిన నామకరణ మహోత్సవంలో పాల్గొన్న నెల్లూరు విజయ డెయిరి చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి చిన్నారిని అక్షింతల వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో డెయిరి ఎండి కృష్ణ మోహన్, మాజీ ఎండి కృష్ణమోహన్, డెయిరి సీనియర్ అసిస్టెంట్ శివయ్య తదితరుల తోపాటు పలువురు డెయిరి ఉద్యోగులు పాల్గొన్నారు.

మహానాడుకు భారీగా తరలిన తెలుగుదేశం నాయకులు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కడపలో జరుగుతున్న మహానాడు భారీబహిరంగ సభకు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు వలేటివారిపాలెం మండలం కళవల్ల తెలుగుదేశం సీనియర్ నాయకులు మోదేపల్లి నారాయణ ఆధ్వర్యంలో గురువారం రొండు బస్సు లలో 100మంది నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సూచనల మేరకు తెదేపా నాయకులు కార్యకర్తలతో కలిసి తెదేపా బహిరంగ సభను విజయవంతం చేసేందుకు వెళుతున్నామని తెలిపారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు చేసుకొని రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

మహానాడుకు తరలిన పసుపు సైన్యం

విశాలాంధ్ర-ఉదయగిరి : జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా కడప గడపలో నిర్వహిస్తున్న మహానాడుకు స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ ప్రత్యేకంగా నిలిచారు. తెలుగుదేశం పార్టీ పిలువు మేరకు శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గం టిడిపి నేతలు నాయకులు కార్యకర్తలు అభిమానులకు మహానాడు కు వేలాదిగా గురువారం తరలి వెళ్లారు. తెదేపా శ్రేణులు కొండంత అభిమానాన్ని చాటుతూ, పసుపు సైన్యంలా కదిలి సుమారు 200 బస్సులు, 200 కార్లలో 8 మండలల నుంచి సుమారు 20వేల మంది మహానాడు భారీ బహిరంగ సభకు తరలి వెళ్లారు. ఎనిమిది మండలాల మండల కన్వీనర్లు, ముఖ్య నేతల ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నేత రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు, ఎమ్మెల్యే కాకర్ల సురేష్, నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు, తెలుగుదేశం జిందాబాద్ అంటూ ఉదయ గిరి పట్టణం హోరెత్తింది. ముందస్తు ప్రణాళికతో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కార్యకర్తలకి అభిమానులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మహానాడు వద్ద భోజనం వసతి ఉన్నప్పటికీ, పి పి కుంట బద్వేల్ కి మధ్యలో హైవేకి పక్కన ఒక ప్రదేశంలో ప్రతి ఒక్కరికి ఆహార ప్యాకెట్లు మంచినీరు, మజ్జిగ, అందజేస్తున్నారు. మహానాడుకు వెళ్లే క్రమంలోనే కాకుండా తిరిగి వచ్చేటప్పుడు కూడా అందరికీ ఆహారం, మంచినీరు, మజ్జిగ, అందించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లును చేసి శభాష్ సురేష్ అనిపిస్తున్నారు. అంతేకాకుండా సురేష్ అన్న పిలుపుతో కదిలిన పసుపు దళం మహానాడు జరిగే ప్రాంగణంలో భారీ ఎత్తున కటౌట్స్, ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి, జాతీయస్థాయిలో ప్రత్యేక ఆకర్షణగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నిలిచారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు ఇంత పెద్ద ఎత్తున మహానాడు పండుగ నియోజకవర్గంలో జరగ లేదని, ఒక్క పిలుపుతో కదలిన పసుపు సైన్యాన్ని చూసి సీనియర్ సిటిజెన్ల సైతం ముక్కున వేలేసుకుంటున్నారు. నా ఒక్క పిలుపుతో భారీ ఎత్తున తరలివచ్చిన నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తకు నాయకులకు, టిడిపి నేతలకు, ఎమ్మెల్యే సురేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

వినియోగంలోకి కియోస్కిలు :విశాలాంధ్ర ఎఫెక్ట్

విశాలాంధ్ర-కలువాయి: గురువారం విశాలాంధ్ర జాతీయ దినపత్రికలో నిరుపయోగంగా కియోస్కిలు సచివాలయాల్లో మూలన పడిన వైనం పట్టించుకోని అధికారులు అనే వార్త ప్రచురితం అవడంతో మండల వ్యవసాయ అధికారి ప్రతాప్ స్పందించి సచివాలయం 2 గ్రామ వ్యవసాయ సహాయకురాలు మేఘన వర్షిని ద్వారా కియో స్కిలు వినియోగంలోకి తీసుకొచ్చినట్లు తెలిపారు.

కడపకు భారీగా తరలిన తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర-కలువాయి:కడపలో జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు, కలువాయి మండలం నుండి భారీ సంఖ్యలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనడం జరిగినట్లు కలువాయి మండల టిడిపి నాయకులు గోనుగుంట వెంకటేశ్వర్లు నాయుడు, చల్లా రఘురామిరెడ్డి తెలిపారు.

మహానాడు బహిరంగ సభకు భారీగా తరలిన తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర - దగదర్తి : స్థానిక శాసన సభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆదేశాలతో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి ఆద్వర్యంలో కడపలో జరుగుతున్న మహానాడు బహిరంగ సభకు గురువారం దగదర్తి మండల టీడీపీ కుటుంబ సభ్యులు భారీగా బయలుదేరారు. 50 కార్లు, 10 బస్సులులలో దగదర్తి మండలం నుండి భారీ స్థాయిలో నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంటరీ రైతు ప్రధాన కార్యదర్శి జలదంకి శ్రీహరి నాయుడు, మండ లపార్టీ అధ్యక్షులు అల్లం హనుమంతరావు, మండల యూనిట్ ఇంచార్జి పులి శీనయ్య, మండల ఉపాధ్యక్షులు తాళ్ళూరు సుధాకర్ నాయుడు, టీడీపి నాయకుడు గున్నం రెడ్డి హరికిషోర్ రెడ్డి, మండలయూనిట్ ఇంచార్జి పాపాన మల్లికార్జునరెడ్డి, మండల యూనిట్ ఇంచార్జి పొంకం ప్రతాప్, టీడీపి మండల ప్రధాన కార్యదర్శి విజం కొండపనాయుడు, మండల తెలుగు యువత అధ్యక్షులు వడ్డే వినయ్ కుమార్, మండల, గ్రామ పార్టీ అధ్యక్షులు, నీటి సంఘ అధ్యక్షులు, టీడీపి కార్యకర్తలు పాల్గొన్నారు.

చెత్త తొలగింపు.. విశాలాంధ్ర ఎఫెక్ట్

విశాలాంధ్ర-కలువాయి: గురువారం చెత్త తీయండి మహాప్రభో పట్టించుకోని పంచాయతీ అధికారులు అనే వార్త విశాలాంధ్రలో ప్రచురితం కావడంతో ఇన్చార్జి యుఓపిఆర్డి జీవి రమేష్‌బాబు స్పందించి చెత్త తొలగించినట్లు ఆయన విశాలాంధ్ర కి తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసినచో చట్టపరమైన చర్యలు తీసుకున్నట్టు తెలిపారు.

ఆడిటర్ సుబ్బప్ప మృతి పట్ల వేమిరెడ్డి దంపతుల విచారం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ప్రముఖ ఆడిటర్ సి వి సుబ్రహ్మణ్యం (సుబ్బప్ప) అకాల మరణం పట్ల నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యేవేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు తీవ్ర విచారణ వ్యక్తం చేశారు. బుధవారం రాత్రి సుబ్బప్ప ఇంటికి వెళ్లిఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.సుబ్బప్ప కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. సుబ్బప్పతో ఉన్న అనుబంధాన్ని వేమిరెడ్డి దంపతులు గుర్తుచేసుకున్నారు. భగవంతుడు సుబ్బప్ప ఆత్మకు శాంతి చేకూర్చాలని,ఆ కుటుంబానికి మనోధైర్యం ప్రసాదించాలనివారుకోరారు.

టీడీపీ మహానాడులో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: కడపలో జరుగుతున్న మహానాడు ప్రాంగణంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, మహానాడు భోజన ఏర్పాట్ల కమిటీ సభ్యులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిజన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కేక్ కట్ చేశారు . ఈకార్యక్రమంలో టిడిపి జిల్లా మీడియా కోఆర్డినేటర్ జలదంకి సుధాకర్, శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ ఇందుపూరు అచ్యుత్ రెడ్డి, గూటూరు శ్రీధర్ నాయుడు కాకుపల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

వర్షంలో కూడా పారిశుద్ధ్యం, డ్రైనేజ్ పనుల్లో వార్డు సభ్యురాలు సయ్యద్ ఆరీఫా

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మేజర్ పంచాయతీలో వర్షంలో కూడా కార్మికులతో కలిసి వార్డు సభ్యుల వారి వారి వార్డుల్లో పారిశుద్ధ్యం, డ్రైనెజ్ పనులను దగ్గరుండి చెయిస్తున్న వారిలో 7వ వార్డు సభ్య రాలు సయ్యద్ ఆరీఫా అమె వార్డు లో వీధి దీపాలు,పారిశుధ్యం, డ్రైనెజ్ పనులను దగ్గరుండి కార్మికులతో కలిసి చెయిస్తూ,వార్డు లోని సమ స్యలను తెలుసు కుంటూ,ఆ సమ స్యలను పరిష్కరిస్తూ స్థానికులచే సయ్యద్ ఆరీఫా ప్రశంశలు అందుకున్నారు.

మహానాడుకు తరలిన పోకూరు తెలుగుతమ్ముళ్లు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం:చంద్రబాబు నాయుడు ప్రజల శ్రేయస్సు కోసం తలపెట్టిన మహానాడు మహోత్సవ కార్యక్రమానికి పోకూరు తెలుగుదేశం నాయకులు నలమోతు రవీంద్ర, నవులూరి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో పార్టీ నేతలు, కార్యకర్తలు అభిమానులు తరలి వెళ్లారు. కడపలోని మహానాడులో పాల్గొన్నారు.

సోలార్ విద్యుత్తు వాడకాన్ని ప్రోత్సహించండి :కమిషనర్ వై.ఓ నందన్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:నెల్లూరు నగరపాలక సంస్థలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగస్తులు తమ గృహాలకు సోలార్ ప్యానల్ లను ఏర్పాటు చేసుకొని విద్యుత్ ను వినియోగించుకోవాలని, ప్రతి ఒక్కరికి సోలార్ విద్యుత్ వాడకంపై ప్రోత్సాహం కల్పించాలని కమిషనర్ వై.ఓ నందన్ పేర్కొన్నారు.సోలార్ విద్యుత్ వినియోగంపై వివిధ కంపెనీల ప్రతినిధులు కార్పొరేషన్ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాళ్లనుకమిషనర్గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సోలార్ విద్యుత్ వాడకంతో విద్యుత్ చార్జీలను పూర్తిగా తగ్గించుకోవచ్చని తెలిపారు. దాదాపుగా 90 శాతం వరకు బ్యాంకుల ద్వారా రుణసదుపాయం కల్పిస్తున్నారని,అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పర్యావరణహితమైన సోలార్ విద్యుత్ వినియోగంపై అందరూ అవగాహన పెంచుకొని సోలార్ ప్యానల్‌ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం స్టాళ్లలో ప్రదర్శనకు ఉంచిన వివిధ కంపెనీలసోలార్ ప్యానల్ లను కమిషనర్పరిశీలించి వాటివివరాలుఅడిగితెలుసుకున్నారు.

కాకాణి పూజితరెడ్డితో అనిల్ కుమార్ యాదవ్ మర్యాదపూర్వక భేటీ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:నెల్లూరు నగరంలోని డైకాస్ రోడ్డు నివాసంలో కాకాణి గోవర్దన్ రెడ్డి కుమార్తె పూజిత రెడ్డి తో మర్యాదపూర్వకంగా భేటీ అయిన మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్.. ఈ సందర్భంగా ఆమెకు తమ సంఘీభావాన్ని తెలియజేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ గోవర్ధన్ రెడ్డి పై అక్రమంగా కేసులు బలాయించారని ఆయన పార్టీ ఉండగా ఉంటుందని ఈ కుటుంబానికి ఏ ఇబ్బంది ఉన్న ఆదుకునేందుకు పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి అదే విధంగా నెల్లూరు జిల్లాలోని పార్టీ నాయకులు కార్యకర్తలు ముఖ్యంగా సర్వేపల్లి నియోజకవర్గంలోని కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా ఆదుకునేందుకు పార్టీ ఎల్లవేళలా అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు అదేవిధంగా మీ కుటుంబ పరంగా ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని తప్పక న్యాయపరంగా పోరాటం చేసి గోవర్ధన్ రెడ్డి నీ నిర్దోషిగా కడిగిన వచ్చే వాళ్లే బయటికి తీసుకువచ్చి ఆయనపై అసత్యంగా ఆరోపణలు చేసిన వారికి అందరికీ తగిన బుద్ధి చెప్పే రోజు దగ్గర్లోనే ఉందని అనిల్ కుమార్ యాదవ్ అన్నారు.ఈకార్యక్రమంలో ఆఫ్షాఫ్ మాజీ చైర్మన్ కొండూరు అనిల్,మందల వెంకటశేషయ్య పాల్గొన్నారు.

జక్క వెంకన్న అమరజీవి

విశాలాంధ్ర-కావలి : అమరజీవి కామ్రేడ్ జక్క వెంకన్న 7వ వర్ధంతి సందర్భంగా స్థానిక శివరామ సుబ్బయ్య భవనం సిపిఎం కార్యాలయంలో గురువారం సీనియర్ నాయకులు వి.మల్లికార్జున్ రావు, ఎస్ వెంకయ్య, జక్క వెంకన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ నెల్లూరు జిల్లా మార్క్సిస్ట్ పార్టీ నిర్మాత బడుగు ,బలహీన, వర్గాల ఆశాజ్యోతి, ఎంతోమంది పేదలకు భూములు పంచి, ఇళ్ల నిర్మాణాలు చేపట్టి పేదల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిన మహోనీయుడు జక్క వెంకన్న లేని లోటు పేద ప్రజలకు మార్క్సిస్టు పార్టీకి తీరని లోటని అన్నారు. దామరమడుగు గ్రామంలో జన్మించి మార్క్సిస్టు పార్టీ నిర్మాణం కొరకు వ్యవసాయ కార్మిక సంఘం పెట్టి వ్యవసాయ కూలీల కొరకు ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఎస్ వెంకయ్య, బి కిష్టయ్య, మేడ వెంకటేశ్వర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కడప గడ్డ... తెలుగుదేశం అడ్డా...టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి

విశాలాంధ్ర-ఉదయగిరి : తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కడపలో జరిగిన మహానాడు కార్యక్రమానికి స్థానిక నియోజకవర్గం నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేల సంఖ్యలో మహానాడుకు కదలారు. కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తో కలిసి టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి ఏర్పాట్లను పరిశీలించారు. కార్యకర్తలతో కలిసి కడపలో జరిగిన మహానాడు బహిరంగ సభకు మన్నేటి హాజరయ్యారు. కడప గడ్డపై మహానాడు కార్యక్రమ వేదికగా, లక్షల మంది ప్రజల మధ్యన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగించడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ అంటే ప్రజల పార్టీ అంటూ మరోసారి కడప గడ్డపై ప్రజలు నిరూపించడం జరిగిందని ఆయన తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గం నుంచి కూడా వేల సంఖ్యలో ప్రజలు మహానాడు కార్యక్రమానికి హాజరై జయప్రదం చేయడం జరిగిందన్నారు. ఉదయగిరి నియోజకవర్గం నుంచి మహానాడు కార్యక్రమానికి వెళ్లిన ప్రజలకు ఉదయగిరి

ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చొరవతో కార్యకర్తలకు భోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందని, భోజన ఏర్పాట్లను నియోజకవర్గ నాయకులతో కలిసి పర్యవేక్షించడం జరిగిందని మన్నేటి వెంకటరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పరమ ధార్మికురాలు పుణ్య శ్లోక రాణి అహల్యాబాయి హోల్కర్

విశాలాంధ్ర-కావలి :భారతీయ జనతా పార్టీ కావలి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఒకటవ పట్టణ అధ్యక్షులు మంద కిరణ్ కుమార్ అధ్యక్షతన కావలి పట్టణంలోని రామ్మూర్తిపేట లో షిరిడి సాయిబాబా మందిరంలో పుణ్య శ్లోక అహల్యా బాయి హెూల్కర్ 300 వ జయంతి ఉత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా నెల్లూరు జిల్లా కో కన్వీనర్ కుట్టుబోయిన బ్రహ్మానందం పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య వక్త కుట్టు బోయిన బ్రహ్మానందం మాట్లాడుతూ 1767 నుండి 1795 వరకు మరాఠా సమాఖ్య లోని మాల్వా భూభాగాన్ని పాలించిన అహల్యా బాయి హెూల్కర్ 300 జయంతిని నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అహల్యాబాయి హెూల్కర్ దార్శనిక నాయకత్వాన్ని , ఆమె ఆధ్యాత్మిక శక్తిని ప్రేరేపించి, 30 సంవత్సరాలు అంకితభావం క్రమశిక్షణతో రాజ్యాన్ని పరిపాలించారని మరియు ప్రస్తుత కాలంలో కూడా పరిపాలనలో మహిళలకు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ఆవిడ ప్రతి రోజు నర్మదా నదిలో స్నానం ఆచరించి మట్టితో శివలింగాన్ని తయారు చేసి ఆ లింగం సాక్షిగా న్యాయ నిర్ణయం చేసేవారు. సామాన్య ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను ఓపిగ్గా వినేవారు. చక్కటి నిర్ణయాలను ప్రకటించేవారు. అహల్యాబాయి పాలనలో ఖజానా నిండుగా వుండేది. ప్రజలకు ప్రణాళికబద్ధమైన పన్నుల విధానం ఉండేది. వైధవ్యం పొందిన మహిళలు దత్తత తీసుకునే హక్కు , భర్తల ఆస్తిలో హక్కు మొదలైన మార్పులు అహల్యాబాయి హెూల్కర్ పాలనలోనే మొదలైనాయి. ధార్మిక విషయాలలో అహల్యాబాయి సాధన వల్ల ఆమెను దైవంగా పరిగణించేవారు. అది ఇప్పటికీ మనం గమనించ వచ్చు, స్వయంగా శివభక్తురాలు అవటం వల్ల అఖండ భారతావనిలో ఉన్న జ్యోతిర్లింగస్థానాలలో విదేశీల దాడిలో ధ్వంసం అయిన అనేక ప్రసిద్ధ శివాలయాల గర్భాలయాలను తిరిగి పునర్నిర్మించారు. ఒక్కొక్క ధార్మిక కార్యం చూస్తే హిందూసమాజం దేవీ అహల్యాబాయి హెూల్కర్ కి ఎంత ఋణపడిందో అర్థమవుతుంది. సరిచేసి, తిరిగి వ్రాసుకోవాల్సిన మన దేశ చరిత్రలో దేవీ అహల్యాబాయి హెూల్కర్ కు ప్రముఖ స్థానం ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని తెలిపారు.భారత ప్రధాని నరేంద్ర మోడీ అభివృద్ధితో పాటు సాంస్కృతిక చైతన్యాన్ని పునరుద్ధరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కూరాకుల సవీంద్రా ,పట్టణ ఉపాధ్యక్షులు కోడూరు మురళీకృష్ణ ,పట్టణ కార్యదర్శి మట్టా మల్లికార్జున యువమోర్చా ప్రధాన కార్యదర్శి మేదరమెట్ల మణిదీప్ ,రాము యాదవ్, దేవస్థాన కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

పంచాయతీల్లో పారిశుద్ధ్య లోపం.!

విశాలాంధ్ర-ముత్తుకూరు : సర్వేపల్లి నియోజకవర్గంలోని అనేక పంచాయతీల్లో పారిశుధ్య లోపం స్పష్టంగా కనిపిస్తోందని, అందువల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడే అవకాశం ఉందని జనసేన సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం నియోజకవర్గంలోని వెంకటాచలం మండలం సర్వేపల్లి గ్రామంలో అద్వాన్నంగా ఉన్న పారిశుద్ధ్య పనులను పరిశీలించాక అనంతరం ఆయన తన కార్యకర్తలతో కలిసి గ్రామంలో బ్లీచింగ్ చల్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో గ్రామాలలో పంచాయతీ కాలువలను నిర్మించారని, కానీ ఆ కాలవల్లో నీళ్లు వెళ్ళే దానికి అవకాశం లేకుండా నిర్మాణం చేయడంతో కాలువల్లో మురుగునీరుతో పాటు చెత్తా చెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయి దోమలు ప్రబలి అంటూ రోగాలు వచ్చే దానికి అవకాశాలు ఎక్కువగాఉన్నా యన్నారు. గ్రామ పంచాయతీ పాలకులు గత వైసిపి పాలకులే ఉండడం కారణంగా కూటమి ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులు తీసుకుని వచ్చి పంచాయతీలకు అందిస్తున్న పూర్తిస్థాయిలో పారిశుధ్యం లోపం కనిపిస్తోందన్నారు. పంచాయతీలలో కనీసం వారానికి ఒక్కరోజైనా మురుగు కాలవలు క్లీన్ చేయడం లేదని, చెత్తను తొలగించడం లేదని,దీనివలన సర్వేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ప్లాస్టిక్ కవర్లు వ్యర్థాలతో నిండిపోయి జనా వాసాల మధ్య ఈ చెత్త దర్శనమిస్తోందన్నారు.ఈ మార్గం గుండా వెళ్లేటటువంటి పంచాయతీ పాలకులు చూసి చూడనట్టుగా నిమ్మకు నీరెత్తినట్టుగా ఉన్నారంటే వీళ్ళు మనుషుల లేదంటే జంతువుల అని ఆవేదన వ్యక్తం చేశారు. వారం లోపల అంగన్వాడి స్కూల్ దగ్గర ఉండే చెత్త సర్వేపల్లి సినిమా హాల్ ముందుండే చెత్త క్లీన్ చేయించి, గ్రామంలో మురుగు కాలవలని క్లీన్ చేపించాలి అలా చేయించని పక్షంలో వీళ్ళ అందరి మీద పూర్తిస్థాయిలో చర్యలు తీసుకొని పంచాయతీని శాసిస్తున్నటువంటి వైసిపి పంచాయతీ అధికారికి చెక్ పవర్ లేకుండా కూడా చేపిస్తామని తెలియజేస్తున్నామని ఆయన తెలిపారు.సర్వేపల్లి పంచాయతీలో అనేక కంపెనీలు ఉన్నాయని, లక్షల రూపాయలు దండుకొని వీళ్ళ జేబులునింపుకుంటా గ్రామపంచాయతీని కనీసం అభివృద్ధి కూడా చేసేన పరిస్థితులు లేకుండా ఉన్న ఈ దౌర్భాగ్యులకు త్వరలోనే తగిన శాస్తి జరుగుతుందన్నారు.కూటమి ప్రభుత్వం ఏ ఒక్కరిని వదిలిపెట్టే ప్రసక్తే ఉండదని చెప్పి తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పినిశెట్టి మహేష్ సందూరి, శ్రీహరి, మణి, ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం, అశోక్, మస్తాన్, ఎలికం గిరీష్, చిన్న, చల్లా చెంచయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జక్కా వెంకయ్య వర్ధంతి

విశాలాంధ్ర- ఉదయగిరి: పట్టణంలోని పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో మాజీ శాసనసభ్యులు జక్క వెంకయ్య ఏడవ వర్ధంతి సిపిఎం ఆధ్వర్యంలో గురువారం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి కోడె రమణయ్య మాట్లాడుతూ మెట్ట ప్రాంతమైన ఉదయగిరికి జిల్లా జక్కా వెంకయ్య సేవలు చిరస్మరణీయమన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గడ్డం నాగేశ్వరరావు సిపిఎం నాయకులు ఫర్దిన్ భాష కామాక్షమ్మ పందిళ్ళ వెంకటేశ్వర్లు నాయబ్ వెంకటేశ్వర్లు కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

యోగాతో మానసిక ప్రశాంతత :సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : యోగాతో శ్వాస, శక్తి, ప్రశాంతకలుగుతుందని కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ పేర్కొన్నారు.11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాలలో భాగంగా బుధవారం వలేటివారి పాలెం జిల్లాప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎంపిడిఓ నరేంద్ర దేవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాంధ్ర డే కార్యక్రమంనకు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఏదో సమయంలో ఒత్తిడికి గురవుతారని ఒత్తిడి నుండి విముక్తి పొందాలంటే యోగ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.యోగా మనిషి జీవితంలో ఒక భాగం కావాలని,సంపూర్ణ ఆరోగ్యం యోగాతోనే సాధ్యమని తెలిపారు. యోగా సాధనలో మానసిక సమస్యలు, శారీరక రుగ్మతం నుంచి విముక్తి లభిస్తుందని అన్నారు. మీతో పాటు మీ కుటుంబ సభ్యులు గ్రామంలోని ప్రజలకు యోగా పై అవగాహన కలిగించి అందరూ ప్రతి

రోజూ చేసే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నరేంద్ర దేవ్, గుడ్లూరు సీఐ మంగారావు, ఎస్ఐ మరిడి నాయుడు, ఏఎస్ఐ బ్రహ్మయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు ఇస్సాక్,యోగా ఉపాధ్యాయుని శ్రీలత, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, వెలుగు సిబ్బంది, పీల్డ్ అసిస్టెంట్ లు తదితరులు పాల్గొన్నారు.